# భూతల స్వర్గం

న్యూయార్క్ నుండి వచ్చిన ఎయిర్ బస్ - 320 సహార్ ఎయిర్ పోర్టులో ఆగింది. చేతిలో బ్రీఫ్‌కేసుతో, చుట్టూ ఓ సారి పరికించి దిగాడు రాజు. కార్గో నుండి వచ్చిన లగేజీ తీసుకుని కస్టమ్స్ క్లియరెన్స్‌కు నిలబడ్డాడు. రెండు గంటల తర్వాత, ఓ విస్కీ బాటిల్, రెండు సిగరెట్ పెట్టెలు, కొన్ని డాలర్లు వదిలించుకుని బయట పడ్డాడు. ప్రీ పెయిడ్ టాక్సీ బూత్‌లో టిక్కెట్ తీసుకున్నాడు. మరికొద్ది సేపటి తరువాత, తనకు కేటాయించిన టాక్సీ చర్నీ రోడ్డువైపు పరుగులు తీస్తోంది.

పదిహేను సంవత్సరాల క్రితం మనదేశం వదలివెళ్ళినప్పటి ఫీలింగ్ గుర్తుకొచ్చింది. ఆంధ్రా యూనివర్సిటీలో ఎమ్.టెక్. చేసి న్యూయార్క్ వెళ్ళాడు. అక్కడే ఎం.ఎస్., ఎం.బి.ఎ. చేశాక, ఓ పెద్ద కంపెనీలో, పెద్ద హోదాలో పని చేస్తున్నాడు. తనిప్పుడు ఎన్నారై., అంటే అనివాస భారతీయుడు!

ఆ నడుమ ముఖ్యమంత్రి చికిత్స నిమిత్తం వచ్చినపుడు తెలుగు వారినుద్దేశించి చేసిన ప్రసంగం గుర్తుకొచ్చింది. ఇప్పుడీ రాకకు ప్రేరణ అదే.

'మీరు మాతృ రాష్ట్రానికి రండి. మీ మేధస్సునూ, అనుభవాన్నీ, డబ్బును పెట్టుబడి పెట్టండి. మీ సోదరీ సోదరులకు ఉపాధి కల్పించండి. మీకు కావాల్సిన వసతులు మేం కల్పిస్తాం. మీరందరూ ఎక్కడ ఉన్నా భారతీయులు, తెలుగువారు ఈ విషయం సదా గుర్తుంచుకోండి.'

ముందు తను జితేన్ పరీఖ్‌ను కలవాలి. ఆంధ్రాలో పెట్టబోయే పరిశ్రమ ఉత్పత్తులకు

చెందిన ఎక్స్‌పోర్ట్స్ విషయం చర్చించాలి. ఆ తరువాత హైద్రాబాద్ మీదుగా నిజామాబాద్ వెళ్లాలి. అక్కడ తన కాలేజీ మిత్రుడు రవీంద్రతో తను పెట్టపోయే ప్రాజెక్టు గురించి చర్చించాలి. తనను తీసుకుని తన స్వంత ఊరైన జక్రన్‌పల్లి వెళ్ళాలి. ఇంజనీరింగ్ ఇండస్ట్రీకి చెంది, సైట్ సెలక్ట్ చేసుకోవాలి. తిరిగి హైద్రాబాద్ వచ్చి పరిశ్రమకు చెందిన లైసెన్సు, రాయితీలకు చెందిన పేపర్ వర్క్ కంప్లీట్ చేయాలి. స్థూలంగా ఇదీ తన షెడ్యూల్.

టాక్సీ చర్నీ రోడ్డు చేరింది. జితేన్ పరీఖ్ బిల్డింగు ముందాగింది. టాక్సీ డ్రైవర్ సామాను దింపాడు.

"సామానంతా ఉంది కదా, చెక్ చేసుకోండి సాబ్" టాక్సీ డ్రైవర్ హిందీలో అన్నాడు.

"ఉంది. ధన్యవాదాలు."

"ఓ.కె."

అయినా టాక్సీ డ్రైవర్ కదల్లేదు. రాజు చూసాడు. టాక్సీ డబ్బులు ఎయిర్‌పోర్టులోనే కట్టాడు. మరింకెందుకు నిల్చున్నాడో అర్థం కాలేదు.

"సాబ్ ఏమన్నా ఇవ్వండి. మీసామానంతా దించాను."

రాజు యాభై రూపాయల నోటు అందించాడు.

"ముష్టి వాణ్ణి అనుకున్నారా సాబ్. యాభై డాలర్లు ఇవ్వండి" టాక్సీ వాని టోన్ మారింది.

రాజు ఆశ్చర్యపోయాడు. ఇండియా ఇంతగా డెవలప్ అయ్యింది? యాభై రూపాయలు ముష్టా? ఇండియాలో డాలర్లు ఇవ్వాలా? ఇంతకూ ఇదా ముష్టికాక దాదాగిరి కూడానా?

"మామూలు ఛార్జీలకంటే ఎక్కువే పే చేశాను. దానికి రెట్టింపు నీకు టిప్ ఇవ్వాలా?"

"ఏం సాబ్, ఇరవైనాలుగ్గంటలు ఎయిర్‌పోర్టులో పడిగాపులుపడితే గానీ బేరం తగలదు. అంతటి మా శ్రమకు ప్రతిఫలం ఇదా?"

"టాక్సీ నిలిపి పేకాడు కోవడం శ్రమ? దానికంటే ఊరులో తిప్పితే బేరాలు రావు?" చిరాగ్గా అన్నాడు రాజు.

"ఆ నీతులన్నీ నాకెందుకు? పొద్దున్నే మంచి బేరం తగిలింది! ఇంకో రెండు వందలివ్వు" ఏకవచనంలోకి దిగిపోయాడు టాక్సీవాలా.

అలాంటి వారితో గొడవెందుకని మరో వంద ఇచ్చి వదిలించుకున్నాడు.

జితేన్‌కు ట్రబుల్ ఎందుకివ్వడం అని అతన్ని ఎయిర్‌పోర్టుకు పిలువలేదు. అతని కారులో వస్తే ఈ బెడద ఉండేది కాదు.

పరిఖ్ దగ్గర పని పూర్తి చేసుకుని నిజామాబాద్ వెళ్ళాడు. రవీంద్రతో ఓరోజు గడిపాక ఇద్దరూ జక్రన్‌పల్లి బయలుదేరాడు. నిజామాబాద్ స్టాండ్‌లో యాభైకి పైగా టాక్సీలు,

అంతకు పైగా ఆటోలూ కనిపించాయి.

"ఇన్ని వాహనాలా?" రవీంద్రనడిగాడు రాజు.

"అవును. వారికి రోజూ బేరాలు అవసరంలేదు. ఒక్క బేరంలోనే నాలుగు రోజు సరిపడా దండుకుంటారు. గిట్టుబాటుకంటే మూడు నాలుగు రెట్లు ఎక్కువగా చెబుతా దాంతో తగినన్ని బేరాలు రావు. ఇక్కడ ఇలా చీట్లాట, పేకాట ఆడుతూ, సినిమాల షికార్లకు పోతూ కాలం గడుపుతారు."

"కిలో మీటరుక్కింతని ఆర్.టీ.వో. నిశ్చయించరా?"

"దేని దారి దానిదే. అందుకే ఎవడన్నా దొరికితే చాలు. వెయిటింగ్ ఛార్జీలు, భో బత్తాల పేరతో అదనంగా వసూలు చేస్తాయి."

"సరే. ఏదో ఒకటి ఘాట్లాడు. మనకి టైం లేదు కదా?"

జక్రన్‌పల్లి వెళ్ళి అంతకుముందే రవీంద్ర షార్ట్ లిస్ట్ తయారు చేసిన స్థలా చూశారు. ఫ్యాక్టరీ కొరకు ఓ స్థలం ఎన్నుకున్నాడు. బ్రోకర్‌కు బాగానే ముట్టచెప్పా వచ్చింది. పదిమందితో సంప్రదించే సమయం లేదు మరి!

హైద్రాబాద్‌లోకూడా, పైరవీ కారుల్ని ఆశ్రయించాల్సి వచ్చింది. డబ్బు వెదజల్ల ఏ చిన్న పనీ జరగదని అర్థం అయింది. ముఖ్యమంత్రి వాగ్దానాలు నీటి బుడగ తేలింది. అతని దేశభక్తి తేటతెల్లమైంది.

ఇరవై రోజుల తర్వాత, ముంబయిలోని ఓ రెస్టారెంట్లో కూర్చున్నారు రాజు, రవీం

రాజుకి వీడ్కోలివ్వడానికి వచ్చాడు రవీంద్ర. మరికొద్ది గంటల్లో రాజు అమెరి వెళతాడు.

"ఇప్పుడు చెప్పు, మన దేశం గురించి నీ అభిప్రాయం."

భుజాలెగరేస్తూ... నవ్వాడు, ఓ క్షణం.

"నేనొచ్చే ముందు సిన్సియర్‌గా ఫీలయింది మేం స్వార్థపరులమని. మాలో దేశ అనేది తగ్గిపోతోందని. ఇక్కడకు వచ్చాక అర్థమైంది, దేశభక్తి అనేది ఎంత రొటీనో ఆగాడు.

తిరిగి కొనసాగిస్తూ "ఎంత సేపూ తక్కువ శ్రమతో ఎక్కువగా సంపాదించాల యావే కానీ, ఫలితం, శ్రమకు అనుపాతంలో ఉంటుందని అనుకోరు. న్యాయార్జితం క పై ఆదాయంపైనే మక్కువ ఎక్కువ. పైరవీ కారులనుండి ప్రభుత్వోద్యోగులదాకా, పారిశ్రా వేత్తలనుండి రిక్షా, టాక్సీ డ్రైవర్లదాకా, ఎదుటి వారి అవసరాన్ని ఆసరాగా తీసుకుని డ గుంజుతుంటారు. సంపాదించాలంటే కష్టపడాలి కానీ, ఊరికే జనం దగ్గర దండుకోవాల ఎలా?"

"అమెరికాలో ఉండదా ఇది?"

"ఉండదు. అసలీ విషయంలో ఇండియన్ కాన్సెప్ట్ లోనే నాకు తేడా కనిపిస్తుంది. ఓ రోజు బేరం వస్తే నాలుగు రోజులు గడపటం, అందరూ ఆ ఒక్క బేరంకోసం ఎదురు చూడటం, ఇందులో ప్రోడక్టివిటీ ఏముంది? ఇలాంటి మనస్తత్వం వల్లే, మధ్య తరగతి జనం షేర్ల మీద పడి చేతులు కాల్చుకున్నారు" నవ్వాడు రాజు.

రవీంద్ర తలూపాడు.

"నాకు అర్థమైంది, ఇక్కడ పని చేయడాన్ని అగౌరవంగా భావిస్తారు. డిగ్నిటీ ఆఫ్ లేబర్ లేదు. అక్కడ అలా కాదు. బిలయనీర్ కొడుకు అయినా పెట్రోల్ బంకులోనో, మరోచోటో పనిచేస్తారు. వారికి నిరంతరం కొత్తది సాధించాలనే తపన ఉంటుంది."

"ఇంకో ప్రశ్న అడుగుతాను."

"అడుగు" నవ్వుతూ అన్నాడు రాజు.

"ఇక్కడ నీ పెట్టుబడికి తగ్గ లాభం ఉంటుందంటావా?"

"తప్పకుండా. నేను చెమటోడ్చి సంపాదించిన డబ్బు బూడిదలో పోసిన పన్నీరు కానేకాదు. అమెరికాలో నే నేర్చిన చదువు, వృత్తిలో సాధించిన విజయాలు మార్గదర్శకాలు కాగా నష్టం వచ్చే ప్రసక్తే లేదు."

"ఇక్కడ పరిస్థితులు చూశావు కదా?"

"పరిస్థితులను మనకు అనుగుణంగా మలచుకోవడంలోనే ఉంది నేర్పు. ఇక్కడ వాతావరణంలో ఎలా మెలగాలో తెలిసిన నీవు ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ చూసుకోవడానికి పరీఖ్, ఎక్స్‌పోర్ట్ మేనేజ్ చేయడానికి నాకు అండగా ఉండగా నాకే సమస్యా, సమస్యే కాదు. మీ సహకారంతో మాతృదేశానికి, రాష్ట్రానికి నావంతు సేవచేసి నా ఋణం తీర్చుకుంటాను. కొందరు నిరుద్యోగులకైనా ఉపాధి కల్పిస్తాను. విలువైన విదేశీ మారకం మన దేశానికి తీసుకువస్తాను. ఇది నా కన్విక్షన్."

"నీ కన్విక్షన్ సరే. మన రాష్ట్రంలో పరిశ్రమ నడపటం అంత సులభం కాదు. రెడ్‌టేపిజం, కరెంటు కోత, లేబర్ ప్రాబ్లం... ఇలా ఎన్నో అడ్డంకులున్నాయి."

"ఏదీ సులభంగా లభ్యం కాదు. ప్రతి ప్రాబ్లంకు సొల్యూషనుంటుంది. కీలెరిగి వాత పెట్టాలి. కష్టపడాలి, సాధించాలి."

"అయితే నీ ప్రాజెక్టు సక్సెస్ అవుతుందంటావ్?"

రాజు నవ్వాడు, కొంచెం బిగ్గరగానే.

"ఖచ్చితంగా. ఇండియాని క్యాపిటలిస్ట్ కంట్రీస్ స్వర్గంగా ఎందుకు భావిస్తాయో ఇప్పుడర్థం అయ్యింది. ఇక్కడ వస్తువ్యామోహం, బోల్డంత ఆశ మాత్రమే ఉన్నంతకాలం ఇది కొంతమందికి స్వర్గమే... భూతల స్వర్గం."

రవీంద్ర ఇంక మాట్లాడలేదు. ★